இந்நூலை 1950 ஆம் ஆண்டு ஆய்வுப் பதிப்பாகவும், முதற்பதிப்பாகவும் தஞ்சை சரசுவதி மகால் நூலகம் வெளியிட்டுள்ளது. இந்நூலின் பதிப்புப் பணியை சரசுவதி மகால் நூலகத்தின் முன்னாள் பண்டிதர்கள் திரு வி. சுந்தரசர்மா, திரு. A. மகாதேவ சாஸ்திரிகள் ஆகியோர் சிறப்பாகச் செய்துள்ளனர்.

இந்நூல் வெளிவர நிதி உதவி நல்கிய நடுவண் அரசுக்கும், நிருவாக அலுவலர் மற்றும் வெளியீட்டு மேலாளர் (பொறுப்பு) சைவத் தமிழ்ப் புலவர் திரு. சாமி. சிவஞானம் அவர்களுக்கும், இந்நூலை கணினி அச்சில் வெளிவரத் துணை நின்ற ஏனையோருக்கும் எனது இனிய பாராட்டுதல்களைத் தெரிவித்துக் கொள்கிறேன்.

**ந. முத்துக்கருப்பன்,**
மாவட்ட ஆட்சித்தலைவர் (பொறுப்பு)
மற்றும் இயக்குநர்,
சரசுவதி மகால் நூலகம்.

தஞ்சாவூர்
27-7-2007

న[26]వపుణ్యకవ్రతనాటకవైఖరి
నేకరించిన వాగ్విశేషశేష
కేళిమై [27]గోపికాగీతబు [28]భ్రమరగీ
తలు తెనిగించు నద్యతనభోజ
సరిలేని ఫా[29]ల్గుణోత్సవమెల్ల రగడ చౌ
పదము లొనర్చిన భవ్యచరిత
ధర [30]రాజగోపాలదండకసందర్భ
వైదర్భి గన్న విద్వత్కవీంద్ర
సారమౌ పీ[31]రశృంగార సాంగత్యంబు
మెరయించు రసికుల మేలుబంతి
[32]సంపగ్గిమన్నారు సాంగత్యము నమర్చి
జగతి నెచ్చిన నెరజాణరాయ
గోపాలునకు వే[33]డుకోలువిన్నపములు
దరువు లొనర్చు సౌదార్యధుర్య
[34]యేలలు వి[35]డిపదాల్ హెచ్చు సం[36]కీర్తన
లధ్యాత్మ లొనరించు నతులచర్య
వా[37]ల్వాచి గు[38]జ్జరి వి[39]శ్వేడు దం[40]డులా
స్యము కంతుకక్రీడ యల్లికయును
కో[45]రవంజి శుభలీల, గు[46]జరాతిదేశిచౌ
పదము జ[47]క్కిణి దురుపదము మదన[48]
పదదూత్యమును జో[49]గిపదచాళి శారదా
[50]సామ్రాజ్యమును చిందు సవతిమచ్చ
రంబులు నాట్యకదంబంబు మొదలైన
నాట్యముల్ హవణించు నవరసజ్ఞ

తే॥ మహితగాంభీర్య చోళసామ్రాజ్యధుర్య
కోటిమన్మథరూప సద్గుణకలాప

కలిగొట్టు కస్తూరిగన్నేరుపొదలు
తిలకనమేరువుల్ దేవదారులును
(నాగమల్లెలు మంచి) నారికేళములు
(తగరంపుతరువులు తగుకానుగులును)
తొలుదొల్తఁజిగురులై తొగరులై పొడమె
తలిరులై దళములై (తగజూడఁ) బొడమె
నవముగాఁ జిన్నిగ్రొన్ననలంకురించె
నవిగుత్తులై యత్తి యరవిరులయ్యె
సంతటనిండార నవివికసించె
పొంతనే జలజల పుష్పొడుల్ రాలె
తేనె లాపుప్పొడితిప్పలమీఁద
సోనవానలరీతి జోరునఁ గురిసె
నవి కాల్వలై యేఱులై ప్రవహించ
హావణినయరవిరుల్ హరిగోళ్ళమీఁద
తేంటులు తదుభయతీరముల్ జేరె
బోంటులతో రాకపోకలు గలిగె
అచ్చటఁ బొడమిన యాళలాటువులు
పచ్చనై ధోరలై పక్వంబులగుచు
ఫలములై మించునాఫలరసధార
చిలుకలు నోరూరి చెంగటఁ బారె
జడిగొని గుజ్జుగొజ్జఁగిపొదల్ గురియ
విడివడి జాల్కొని వెల్లువల్గట్టి
మగటాల నిగిడారుమడువులు మీరి
యెగబారె పన్నీటియేఁటికాలువలు
ఘనసారతరువుల గంబురాలురుల
గనిమలై దిన్నలై గట్టయ్యె నచట

వ॥ ఆవేళ చోళభూపాలతిలకంబు సంగీతభంగితాంతరంగుండై యంగనామణులం గనుంగొని సరసవిలాసవాఙ్మాధురీమంజరీ ధౌరంధరధురీణుండై యొక్కజక్కవగుబ్బెతకుఁ బుక్కిటివిడె మొసంగి, కెంగేల నొక్కశృంగారవతి కీలుజడ గీలించి, బొటవ్రేల నొక్కకుటిలకుంతలనీవీబంధంబు జాఱ మీటి, యొక్క బిబ్బోకవతి సిబ్బెంపుగబ్బిగుబ్బ లుబ్బరంబుగా ఘనతరనఖరేఖలఁ జీరి, యొక్కయంబుజనయనమధుమధురసమధురాధరసుధారస ధారలఁ గ్రోలి, మంజులమృదులమహనీయభావనీయకరనీరజ యుగళంబు మోడ్చి యొక్కపంకజాక్షిబింకపుపాలిండ్లు సంకు మదకుంకుమపంకంబుల నలంది, యొక్కరంభోరువుపరి రంభణం బొనర్చి, యొక్కకుంకుమగంధి నంకంబున నుంచి యంచితంబుగాఁ గొలువై యున్న యవసరంబున నొక్కవస రము చెలి చేరి యారాజశేఖరునితో నేమని విన్నవింపుచున్నది. ఓరాజన్యమూర్ధన్య! రాజగోపాలస్వామిసేవకురాలైన దేవదేవి దేవరకు భరతసంగీతాదివిద్యల వినుపించ నుత్సహించి సంగీత మేళంబు హవణించుకొని బైటికూటంబున వచ్చియున్నదయ్యా. అయితే రప్పించుమా.

అప్పు డాజనపతిపంపున వారుఁ బిలువ నాకలువకంఠి చంటిపై జంటగుబ్బలనునుపెట్టు రవికెఁగనుపట్టుదేశవాళి కానె ప్రకాశింప నెరసాముగొప్పకొప్పుకప్పు గుప్పళింపబురుసాచీరపింజలు చరణ మంజీరంబులతోఁజీరాడ బాహుమూలకాంతులు గుబ్బలపైఁ గోరాడ తనరూపురేఖలు మదనమదవతితోఁ బోరాడ నిజాగ్రజతో జోడుగూడి వచ్చెనట యెటువలెను.

నాసరితనమునకుఁ దక్కువైనఁ గాని
నా సరివారెల్ల నగినా నగని
నీసరసకు రాక నే దాళలేనే
మాసామి యెంబెరుమానారుతోడు ॥ పాలించవే ॥

హరిదాసు లిప్పుడేమన్నా యననీ
పురవాసు లెడబాసి పోయినా పోనీ
తరుణీమణి నీకు దక్కితి సొక్కితి
తిరువామణితోడె తిరుమణితోడె ॥ పాలించవే ॥

కులధర్మమునకు నేవెలియైన గానీ
తెలిసి మా సుపవులు తెగడిన తెగడనీ
యెలమితో నినుఁ జూడ కే నుండలేనె
యలినీలవేణి మా యాళ్వారుతోడె ॥ పాలించవే ॥

వ॥ అని మదనవేదనాదోధూయమానసుండై పలికి ముసలిదానికలికి బైటిపంచఁజేరి నిద్రాహారంబులు లేక యాభద్రగజయాన సంగతికై రాజగోపాలస్వామిని ప్రార్థించెనట యెటువలెను.

పదం॥ ఆహిరి॥ ఆది॥

మీసాముపై దేనె యంత
దాసితిగా సంసారము రాజమన్నా .
నీసేవ చేసుకొంటెఁ
నెమ్మది నుంటిఁగా రాజమన్నా ॥ 1

ఆశ పుట్టించి నన్నేల
తోసుకొవచ్చితయ్య రాజమన్నా
నాసరివారిలో నింత
నగుబాటుసేతువా రాజమన్నా ॥ 2

